నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# రాజన్న సిరిసిల్ల
శనివారం 7 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 7, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES



ఇల్లంతకుంట : 50 పడకల దవాఖాన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సుడా చైర్మన్ జీవీఆర్, తదితరులు

# రసమయిని గెలిపించండి..

- భారీ మెజార్టీ కట్టబెట్టండి
- పదేండ్ల కింద తెలంగాణ ఎట్లుండె..
- ఇప్పుడెట్లయిందో చూసి ఓటేయండి
- మండుటెండల్లో వాగులు, వంకలను పారించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే..
- నాడు పనికోసం పాకులాట.. నేడు కూలీల కొరత
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

.. IVలో





ఇల్లంతకుంటలో సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

'పదేండ్ల కింద తెలంగాణ ఎట్లుండె.. తెలంగాణ ప్రభుత్వంలో ఎట్లయిందో కళ్ల ముందే కనిపిస్తున్నది.. అభివృద్ధిని చూసి మానకొండూరు బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి కేసీఆర్‌ను దీవించండి. తప్పకుండా మీ సేవలో ఉంటాం' అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇల్లంతకుంట మండలంలో మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం 50 పడకల దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘ భవనం, పల్లె దవఖానలను ప్రారంభించి, బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.

**- రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ) / ఇల్లంతకుంట**



## మండుటెండల్లో వాగులు పారించినం

మండుటెండల్లో సైతం వాగులు, వంకలను పారించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంది. నాడు కూలీ కోసం ఎదురు చూసిన ప్రజలు సీఎం కేసీఆర్ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులుగా మారి ఇతర రాష్ట్రాల వారికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు విని మోస పోవద్దు. అభివృద్ధిని చూసి ఓటేయండి. బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి.

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**

..8లో



# అల్పాహారం.. ఆరోగ్య వరం

**ఉమ్మడి జిల్లాలో అట్టహాసంగా 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం**



వేములవాడ రూరల్ : చీర్లవంచ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, పక్కన వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన 'సీఎం బ్రేక్ ఫాస్ట్' శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభమైంది. కరీంనగర్‌రూరల్ మండలం మొగ్దుంపూర్ జడ్పీహైస్కూల్‌లో మంత్రి గంగుల కమలాకర్, గొల్లపల్లి మండలం చందోళి జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్, మిగతా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ప్రారంభించి, స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. అనంతరం పిల్లలతో కలిసి అల్పాహారం ఆరగించారు.

**-తెలంగాణ చౌక్/ వేములవాడ రూరల్, అక్టోబర్ 6**

